'ల(ర)ఒత్తింతయు లేదు...'

~ పి.నాథ్

రుసరుస-విసవిస నడి రోడ్డు మీద నడ్డి విలబెట్టి అంతంతే అంగలేసుకుంటూ నడుస్తూ పోతున్నాడు బ్రహ్మానందం.

బ్రహ్మానందం ఆనందంగా వుండడం నేనెప్పుడూ చూడలేదు. మరి మీరేమన్నా చూసుంటే ఆ సంగతి నాకు తెలీదు.

అద్సరే- అదలాగుంచితే ... ఈ బ్రహ్మానందానికి ఎప్పుడు ఏ సమయంలో ఎలా ఆ బుర్రలో దూరిందో ఏమో 'అమ్మాయి పెళ్ళాడాలి' అన్న దూరాలోచన దూరి కలవర పెట్టేస్తూంది.

ఓపారమకుంటూ..

వాళ్ళ బామ్మ వెంట స్వాములారి ఉపన్యాసముందంటే బామ్మకి పాయంగా సత్యనారాయణపురం గుడికి వెళ్ళాడు.

ఆ ఉపన్యాస సారాంశం ' అంతా ప్రేమమయం. ఈ మహాభాండమంతా 'ప్రేమ' అనే రెండక్షరాలతో తయారు కాబడింది. ప్రేమతత్వం తెలియని ప్రాణి అజ్ఞాని. ప్రేమను తెలిసి ఆత్మ జీవాత్మ కాజాలదు. అది భగవం

అదే చిరంజీవి ఫీలింగ్‌తో లావుపాటి పక్కింటి బామ్మ మాటు నుంచి తనవే చూస్తున్న ఓ అందమైన రెండు లేడి కళ్ళని పాత్రత్తుగా గమనించాడు.

'అవునంతా ప్రేమమయం. ప్రేమ లేందే బ్రతుకేలేదు. ప్రేమించని హృదయమొక హృదయమా? ఛీ -- కానేరదు. ప్రేమించే ఎద వుంది కదా' అని గుండెను తడుముకుని తనూ తన బామ్మ చాటు నుంచి ఆ అమ్మాయిని

అనుకున్న సమయంలో కన్నా ముందే అనుకున్న అవకాశం రానే వచ్చింది. అమాంతం గోడ దగ్గరకి పరిగెత్తి అమాంతమా చూసుకుంటున్నాడు.

ఆ లేడి కళ్ళ సుందరాంగి బట్టలా రేథుదానికి గోడ వైపు కొచ్చింది. మన వాడి వాడి చూపులు, వెకిలి నవ్వులు - ముఖంలోని ఇంగారులు - కదలికల్లోని అరాటాలు గమనించి గమనించనట్లు బట్టలు పిండి ఆరేస్తూంది.

తువిలో లీనమవడానికి దేహయాత్ర పూర్తి చేయ జాలదు.

ప్రేమించలేని హృదయం హృదయం కాజాలదు. అది కఠిన శిలలతో నిర్మాణమయిన పాదం. ఆ పాదం క్రింద ఎన్నో మల్లెలు నలిగి నశించి పోతాయి. వాడు పాపాత్ముడవుతాడు.

భగవంతుడు భక్తునితో దాగుడు మూతలాడతాడు. ఆ ఇరువురూ ఏకమయ్యే వరకూ ఈ లీలా వినోదం కొనసాగుతుంది. ఈ వినోదం ఓ సంయోగం. అది ప్రేమ మార్గంలోనే తప్ప మరే దారి లేనటువంటిది. ప్రేమ తత్వం తెలియండి! పాటి వారిని ప్రేమించండి!' అని, ఇలాలా సాగింది. ఇలాలా సాగుతోందా-సరిగ్గా అలాంటి సమయంలోనే...

అప్పటికి ఏ రెండు మూడు సార్లో వాడి నాన్న ఇంట్లో లేని సమయంలో బాత్రూంలో అద్దం దాచి, వాడి నాన్న రేజర్ దొంగిలించి దొంగ చాటుగా మీసం ఓ షేపులో కట్ చేసుకుని చిరం జీవిలా వున్నాననుకున్నాడు.

అలా రెప్పేయకుండా చూసేస్తున్నాడు కళ్ళ నిండా ప్రేమని నింపుకుని.

ప్రేమ నిండిన వేళ-

ప్రేమ దొరికిన వేళ-

చూపులు కలిసిన శుభవేళ...

'ఇంటి కెళ్ళంగానే ఓ లవ్‌లెటర్ తయారు చేసి రేపటి కల్లా ఈ అమ్మాయికి గోడ మీంచి అందించే పెయ్యాలి' అని గట్టిగా నిశ్చయం చేసుకున్న వాడై ఆ అమ్మాయి కేసి ఓ ఓరచూపు విసుర్తూ వచ్చేడు.

ఆ అమ్మాయి కలవరపడుతూ బామ్మ చాటుకి వెళ్ళిపోయింది.

మరుసటి రోజు - అనుకున్న ప్రకారం అరడజను పైనే తెల్ల కాగితాల్ని ఖరాబు చేసినవాడై ఫైనల్‌గా ఓ లవ్ లెటర్ తయారు చేసి ఒకటికి పదిసార్లు చదూకుని! ఫర్వాలేదు!!బాంది' అనుకున్నాడు.

అలా అనుకున్నాక కడుపు నొప్పి చెప్పి కాలేజీ ఎగ్గొట్టి పక్కింటివే గమనిస్తున్నాడు ఆ అమ్మాయి కోసం.

"ఇష్‌ష్-ష్" అన్నాడు.

చూడలేదు.

'ఖళ్ ఖళ్'మని దగ్గేడు.

చూడలేదు..

మళ్ళీ దగ్గబోయి - రోగిష్టి వాడ్నను కుంటుందేమో నన్న భయంతో చిటికె వేసేడు. చూసింది-

చూసి నవ్వింది!

ధడేల్‌న పడి లేచి మంచమ్నాడు.

గుండె దడ్‌దడ్ లాడింది.

'ఏమిటి?' అన్నట్టు కళ్ళెగరేసింది.

మనవాడి మనసుకు కళ్ళెం తెగింది.

"ఐ లవ్‌యూ!" అన్నాడు కళ్ళు మూసుకుని.

కళ్ళు తెరిచేసరికి అతనికి దగ్గరగా - అంటే గోడ కానలగా వచ్చి మంచుని "ఏదీ మళ్ళీ చెప్పు" అంది.

"ఐ లవ్ యూ!" అన్నాడు కళ్ళు తెరచే.

"నాకు ఇంగ్లీషు ప్రేమంటే ఇష్టం లేదు. తెలుగు ప్రేమే ఇష్టం" అంది గోముగా.

"నిజవా?!"

"అవున్నిజం. నిజంగానే! నాకు తెలుగు ప్రేమే ఇష్టం. మేము కాన్వెంటులో చదవలేదు కదా. తెలుగు మీడియమే..."

"ఓహ్-మేమూ టెల్గూ మీడియమే".

"ఇంతకీ ఏమిటి విషయం?" అడిగింది.

"ఏం లేదు-మేము నిన్ను ప్రేమిస్తున్నాము"

"ఎప్పట్నించి?"

"నిన్న సత్యనారాయణపురం గుడిలో రాత్రి మీ బామ్మ పక్కన నిన్ను చూసినప్పట్నించి"

"ఎలా?"

"ఆ స్వాములారి ప్రేమతత్వ బోధన నిన్న వెంటనే ... అలాలా ప్రేమనే దుందని తెలిసింది"

"ఎలాంటి ప్రేమ?"

"స్వచ్ఛమయిన ప్రేమ!"

"అంటే?"

"స్వార్థం లేనిది!"

"అంటే?"

"నిష్కల్మషమైంది!"

"అంటే?"

"ప్రేమ ప్రేమమ ప్రేమిస్తుంది!"

"ఓహో..."

"ప్రేమ ప్రేమనే కోరుతుంది!"

"ఆహా..."

"ప్రేమలేకపోతే జీవాత్మ క్షోభిస్తుంది"

"అయ్యో..."

పెంగ్విన్ పక్షుల వందనం

ఉన్నత హోదాలో వున్న వ్యక్తులు వచ్చినప్పుడు సైన్యం గౌరవ వందనం జరపడం అన్ని దేశాలలో వున్న ఆచారం.

అయితే ఎడిన్‌బర్గ్‌లో పెంగ్విన్ పక్షులు సైనికుల మాదిరిగానే కవాతు జరిపి గౌరవ వందనం చేస్తాయి. ఎడిన్‌బర్గ్ జంతు ప్రదర్శన శాలలోని ఈ పక్షులకు శిక్షణ ఇచ్చారు. వీటి క్రమశిక్షణను, మార్చ్‌ను చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం వేయకమానదు.

– జి.ఆర్



"ప్రేమకు తవపర భేదాలు లేవు"

"అలాగా!"

"అవును మరి..."

"అలాగైతే నాకు 'ఓ రకం' ప్రేమ కావాలి. అది మన్ అందించగలవా?" అడిగింది కళ్ళని టపటపలాడిస్తూ.

"అది ఇంగ్లీషులో రాసావా? తెలుగులో రాసావా?" అడిగింది అందుకోబోయి మళ్ళీ చేతులు వెనక్కి తీసేసుకుంటూ.

"ఇంగ్లీషులోనే!"

"అబ్బే, నేను తెలుగు మీడియం అని



"ఓ-తప్పకుండా!" పోనీ ఇచ్చాడు. అలా పోనీ ఇచ్చిన వెంటనే బ్రహ్మానందం దానికి గుర్తుకొచ్చింది, తన చేతిలోని లవ్ లెటర్ సంగతి.

"మన్ అందించగలవా- అని కదా అడిగేవు. ఇదిగో నా చేతిలో రెడీగా వుంది అందిస్తున్నాను. అందుకో" అంటూ లవ్ లెటర్ అందించబోయాడు.

చెప్పి గదా..."

"అవును గదూ. అయాం సారీ. మళ్ళా తెలుగులో రాసుకొస్తానుండు" అని వెళ్ళబోయాడు.

"ఆగాగు - నేనడిగిన ప్రేమని మన్ అందిస్తావా లేదా అని అడిగానుగా..."

"అవునడిగేవు. అదేం ప్రేమ? ఎలాంటి ప్రేమ? నిర్భయంగా అడిగేయ్..." అన్నాడు ఛాతీని వెడల్పు చేసుకుంటూ.

"నాకు తెలుగులో ప్రేమ లేఖలు రాసే ప్రియుడొకడు ఆల్ రెడీ వున్నాడు..."

"ఏం... వెళ్ళి వాడ్ని రెండంటించమంటావా? దెబ్బకి లేఖలు రాయడం మానేస్తాడు వెధవ..."

"నన్ను పూర్తిగా చెప్పనివ్వవేం?"

"చెప్పు చెప్పు..."

"అతన్ని వెధవా గిధవా అనకు. పాపం. అతను నీకు బామ్మర్ది అవ్‌తాడు"

"వాడా? నాకా? బామ్మర్దా? అదెలా?"

"ఇంకా అర్థం కాలేదా?"

"లేదు..."

"నాకు అన్నయ్యలు లేరు. సోదర ప్రేమ కోసం పరితపించిపోతున్నాను. విలవిల్లాడి పోతున్నానంటే నమ్ము. నిన్న నిన్ను మీ బామ్మ పక్క నించి చూడంగానే హాయ్ హాయ్ ఏ మద్రుష్టం-నాకో అన్నయ్య దొరికేడు గదా. పైగా పక్కల్లే అని మురిసిపోయాను. ఈ రోజు నీకా విషయం ఎలాగైనా చెప్పాలనుకున్నాను. మన్వే గోడ దగ్గర కొచ్చావు... నాకు సోదర భిక్ష పెట్టవూ?" అంది దీనాతి దీనంగా అతన్ని అర్థిస్తూ అతని రెండు చేతులూ అంది పుచ్చుకుని.

బ్రహ్మానందం ముఖంలో కత్తివేటుకి నెత్తురు చుక్క లేదు. గుడ్లు మిటకరించి అలా చూస్తుండిపోయేడు. అలా చూసి చూసి శూన్య దృక్కులతో లావెక్కిన ముక్కు పుటాల్ని చూపుడు వేళ్తో రాసుకుంటూ-

"ఇంతకీ తెలుగులో లవ్ లెటర్స్ నీకు రాసే నా బామ్మర్ది పేరేంటన్నావ్?"

"అవ్లేదు"

"అమ-"

"అప్పారావు. వాళ్ళింట్లో అంతా 'అప్పిగా' అని పిలుస్తార్ట. నేను మటుకు ముద్దుగా 'అప్ప' అని పిలుస్తా" ముద్దు ముద్దుగా చెప్పింది.

"ఏం. అప్పులు ఎక్కువగా చేస్తూంటాడేమిటి?"

"ఏమో మరి. నాకు ప్రెజెంటేషన్స్ ఇచ్చినప్పుడల్లా అప్పజేసికొన్నానని చెప్తూంటాడు"

"కొంపదీసి ముళ్ళపూడి అప్పారావ్ కాదు కదా?"

"ఏమో మరి. ఇంటి పేరు తెలీదు"

"పోనీ ఇల్లు తెలుసా?"

"అదీ తెలీదు. విజయవాడ మద్రాసుల మధ్య తిరుగుతూంటాట్ట..."

"హా! హాత విధీ!!"

"అదేం? అట్లా గన్నావ్?"

"అబ్బే, ఏం లేదు..."

"ఇంతకీ మన్ నన్ను 'వెల్లి'గా ప్రేమిస్తున్నావా లేదా?" అడిగింది ఆత్రంగా.

ఇంక చెయ్యగలిగిందేముందని మనసులోనే అనుకున్నవాడై అలా ఆకాశం కేసి చూస్తూ గట్టిగా గుండెల్నిండా గాలి పీల్చుకుని...

"వెలి-వెల్లి. ఓహో 'లాఒత్తు' ఒక్కటే గదా తేడా. అలాగే కానీయ్ 'వెల్లి!'" అన్నాడు విట్టూర్పును గుంభనగా వదుల్తూ.

"అన్నా!" అంది అల్లుంచి.

"వెల్లి!" అన్నాడు ఇల్లుంచి.

సరసం

"సినిమాలో లాగా బుగ్గ మీద గాటెక్కడిదే అని నా ప్రేయసిని అడగడం తప్పయిపోయింది" నాపోయాడు సుబ్బారావు.

"ఏమయిందేమిటి?" అడిగాడు అప్పారావు.

"పొద్దున షేవింగ్ చేస్తుంటే తెగింది అంటూ మోటుగా సమాధానమిచ్చింది"

—ఆనందకుమార్ రెడ్డి, మద్రాసు